జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
గురువారం 6, మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8

## ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు




**వరంగల్ సిటీ, మార్చి 5 (ప్రజాజ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్కోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్లు కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**వివరాలు 2లో..**

# స్టేషన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం

**-మున్సిపాలిటీ లాంచనంగా ప్రారంభించనున్న సీఎం రేవంత్**
**-నియోజకవర్గ కేంద్రంలో 50వేల మందితో భారీ బహిరంగ సభ**
**-ప్రతిపక్ష నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారు**
**-పని లేనివారితో పెట్టుకొని నా సమయం వృధా చేసుకోను**



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 05 ( ప్రజాజ్యోతి ) :**

ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే సమయం ఆసన్నమైందని, ఈ నెల 16న దాదాపు 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నాయకులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని 7మండలాల మండల కమిటీలకు, మండల సమన్వయ కమిటీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. కావున ఆయా మండలాల ముఖ్య నాయకులు మార్చి 7,8,9,10,11తేదీలలో మండల ముఖ్య నాయకులు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలపైన, అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన విషయాలపైన చర్చించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో మరియు

**వివరాలు 2లో..**

## ఎస్సెస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

**- పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ లు,ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు**
**- పరీక్షలు జరిగే ప్రదేశాలలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలి**
**- జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు పరీక్షలకు 3134 మంది విద్యార్థులు**
**- అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి, 5(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ.సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా,రెవెన్యూ, పోలీస్,వైద్య,పోస్టల్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని,..

**వివరాలు 2లో..**

## మున్సిపాలిటీ అభివృద్ధిని ప్రత్యేక శ్రద్ధతో చేయండి:అదనపు కలెక్టర్



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పురపాలక సంఘం కార్యాలయంలో నర్సంపేట ప్రత్యేక అధికారి,సంధ్య రాణి ఆదనపు జిల్లా కలెక్టర్ వరంగల్ (లోకల్ బాడిస్) పురపాలక సంఘంలో సమావేశం ఏర్పాటు చేయనైనది. 2024-25 సంవత్సరానికి గాను సంబంధించినటువంటి ఇంటి పన్ను నల్ల పన్ను. ట్రేడ్ లైసెన్స్ పన్ను, ఎల్ఆర్ఎస్, తదితర మున్సిపల్ కార్యాలయం కు సంబంధించి నటువంటి పలు అంశాలపై మున్సిపల్ స్టాఫ్ తో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది. సంధ్య రాణి ఆదనపు జిల్లా కలెక్టర్ (లోకల్ బాడిస్) వరంగల్ ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. ప్రజలందరూ సకాలంలో ఇంటి పన్ను, నల్ల పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్ను లు చెల్లించి నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు సూచించారు. ఎల్ఆర్ఎస్ 2020,5 1000 ?? డాక్యుమెంట్స్, ఈసీ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సెంటర్ ఇచ్చి వారి యొక్క ల్యాండ్ ను రెగ్యులైజేషన్ చేపించుకోవాలని ప్రజలను కోరినారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీటి సమస్యల పైన 24 వార్డులలో పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి చేతి పంపు, మంచినీటి బావి, నల్లా కనెక్షన్స్ ద్వారా వాటర్ రోజు తప్పి రోజు ప్రజలందరికీ నీటి సరఫరా చేయవలెను అని పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏదైనా నీటి సమస్య ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని తెలిపినారు. పట్టణంలోని 24 వార్డులలో పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్స్ మరియు ఇతర సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినారు మరియు 24 వార్డులలో ఇంటి పన్నులు, నల్లా పనులు 100 శాతం వసూలు చేయాలని ఆదేశించినారు మరియు ఇట్టి విషయంలో ఎలాంటి అలసత్వం వహించిన మీ పైన శాఖపరమైన చర్యలు తీసుకోనబడును అని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ స్టాప్ టి. సంపత్ (ఐ/సి మేనేజర్), ఎ.రజిని (జే.ఏ.వో), కె.రాజేష్ (ఎ.ఇ), ఆర్. వీరస్వామి (టి.పి.ఓ), డి. సంధ్యారాణి (టిపిఎస్), బి. నాగరాజు సానిటరీఇన్స్పెక్టర్, కె. కిరణ్ (జూ.అ), వార్డు ఆఫీసర్స్ మరియు పురపాలక సంఘం సమస్త సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**వరంగల్ సిటీ, మార్చి 5 (ప్రజాజ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్క్‌ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్లు కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారి వివరాలు హైదరాబాద్ కుషాయిగూడ కు చెందిన పిల్ల నాగవెంకట రంగారావు (41), లక్షిటాపూల్ కు చెందిన ముద్దంగుల ఆదిత్య (32), నవీన్ (30), కురుగోడు, బళ్లారి జిల్లా, కర్ణాటకకు చెందిన కాట్రగౌడ భాస్కర్ రెడ్డి (34), దూదిమెట్ల శ్రీధర్ (30), ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనిఖీ చేయగా ఆ కారులో పురుగు మందుల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైన కాట్రగౌడ భాస్కర్ రెడ్డి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా నిన్నటి రోజున నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు ఇగడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేస్తున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు, లెబుల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ నిందితులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, టాస్క్‌ఫోర్స్, వరంగల్ ఏసిపిలు మధుసూదన్, నందిరాంనాయక్, టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ ఇన్స్పెక్టర్లు సార్ల రాజు, గోపి, ఎస్.ఐలు భానుప్రకాశ్, లచ్చయ్య, సాంబయ్య, ఏఏఓ సల్మాన్ పాషా, కానిస్టేబుళ్ళు సురేష్, సాంబరాజు, సురేందర్, రమేష్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## గ్రామాల అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది:ర్యాకం శ్రీనివాస్

**- ఉప్పల్ కి 30 లక్షలు మంజూరు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**- సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన నేతలు**

**- బండి సంజయ్ పై హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**



**కమలాపూర్ మార్చ్ 5 ప్రజా జ్యోతి న్యూస్** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసింది. కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కృషితో గ్రామంలో 30 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ మేరకు మంగళవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, బీజేపీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి సుస్థిర పాలన అందిస్తోందని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ మండల అభివృద్ధికి 1.17 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షణీయమని, ఈ నిధులతో గ్రామాల్లో అనేక పనులు జరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు తోట సురేష్, చిట్టి సుందరయ్య, మెడిపెల్లి రాజు, బండి సంపత్, బండారి సుధాకర్, దండవీని శ్రీనివాస్, లచ్చన్న, పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు కూడా హాజరవడం విశేషం. మారేపెల్లి నవీన్, ఎర్రబెల్లి దేవేందర్ రావు, ఎర్రబెల్లి సంపత్ రావు, ర్యాకం మొండయ్య, రాజమౌళి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పై తమ మద్దతు తెలియజేశారు. గ్రామాభివృద్ధిలో పార్టీలకు అతీతంగా కలిసి పని చేస్తేనే ప్రజలకు ఉపయోగం. అందుకే అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసికట్టుగా ముందుకు వెళ్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించడంతో ఈ ప్రాంతానికి మరింత అభివృద్ధి దిశగా ఊపిరిపోస్తుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# స్టేషన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 05 ( ప్రజాజ్యోతి ) :** ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే సమయం ఆసన్నమైందని, ఈ నెల 16న దాదాపు 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నాయకులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని 7మండలాల మండల కమిటీలకు, మండల సమన్వయ కమిటీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. కావున ఆయా మండలాల ముఖ్య నాయకులు మార్చి 7,8,9,10,11తేదీలలో మండల ముఖ్య నాయకులు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలపైన, అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన విషయాలపైన చర్చించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో మరియు మండలంలో మంజూరు అయిన అభివృద్ధి పనులను కార్యకర్తలకు వివరంగా చెప్పాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. గ్రామంలో పాత, కొత్త అనే బేధం లేకుండా అందరిని సమన్వయం చేయాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో 15మందికి తగ్గకుండా యువజన, మహిళా కాంగ్రెస్ కమిటీలను అలాగే 5మందికి తగ్గకుండా సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేయాలని ఈ కమిటీల ఏర్పాటులో అందరికీ అవకాశం కల్పించే విధంగా చూడాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభకు 50వేల మందికి తగ్గకుండా జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఒక్కో బూత్ నుండి 150కి తగ్గకుండా జన సమీకరణ చేయాలని తెలిపారు. ఒక్కో బూత్ కు ఇద్దరు లేదా ముగ్గురు ఇంచార్జ్ లను నియమించాలని, జన సమీకరణ, వాహనాల ఏర్పాటు బాధ్యత ఇంచార్జ్ లదే అని స్పష్టం చేశారు. మళ్ళీ మార్చి 12,13తేదీలలో మండలాల వారీగా ఆయా మండల కేంద్రాలలో సమీక్షా సమావేశాలు ఉంటాయని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గ్రామాల పర్యటన వివరాలను రేపు సాయంత్రం లోగ అందించాలని, ఆ షెడ్యూల్ ప్రకారమే ఆయా గ్రామాలకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. గ్రామాల నుండి కేవలం కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనే తీసుకురావాలని వెల్లడించారు. గ్రామం నుండి వచ్చే వారితో సమన్వయం చేసుకుంటూ సభలో ఇబ్బంది ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అందరం కలిసి పార్టీ కోసం కష్టపడదామని, పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సీఎం రేవంత్ రెడ్డి కి బ్రహ్మరథం పట్టి ముఖ్యమంత్రి ని సంతోష పెట్టాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన 100పడకల ఆస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కాలేజ్, ఘనపూర్ నుండి నవాబ్ పేట కెనాల్ సిసి లైనింగ్, పంచాయతీ రాజ్ రోడ్లు, 3సబ్ స్టేషన్లు, డీఈ ఆఫీస్, బంజారా భవన్ తో పాటు జనవరి 26న 4నాలుగు సంక్షేమ పథకాలను మండలానికి ఒక గ్రామంలో ప్రారంభించిన గ్రామాలకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం ని నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు కోరడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి పర్యటించలేదని అన్నారు. మొట్ట మొదటి సారిగా నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ సభ ద్వారా ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు. పని లేని వారితో పెట్టుకొని నా సమయాన్ని వృధా చేసుకొనని, నా ఎజెండా కేవలం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టుతో సాధ్యమైనంత వరకు సాగు నీరు అందిస్తున్నానని తెలిపారు. జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకురాగలిగాని పసలేని మాటలు మాట్లాడే వారు ఒకసారి జీడికల్ వెళ్లి చూడాలని హితవుపలికారు. ప్రతీ ఒక్కరూ సహకరించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి, 5(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా,రెవెన్యూ, పోలీస్,వైద్య,పోస్టల్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వం-కు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్, అలాగే చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు,సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు .పరీక్షాకేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు,మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షకేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగానే మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వాహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు .ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు. అదే విధంగా పరీక్షాకేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని,అలాగే విద్యార్థులకోసం ఎస్సెస్సీ ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీకెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ సదానందం,డిఎం హెచ్ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వర రావు,రవాణా శాఖ ఎంవిఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోలర్ మోహన్, ఎస్టీఓ సురేష్,బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్,ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి జయదేవ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ముందు ఖాతాదారుల ఆందోళన



**రాయపర్తి ,మార్చి, 5(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలో చోరీ కి గురైన ఎస్.బి. ఐ .బ్యాంకులో బంగారం పోగొట్టుకున్న ఖాతాదారుల బుధవారం ఆందోళన బ్యాంకు ముందు ఆందోళన చేశారు. బాధితులకు బంగారం విలువ కట్టిస్తానని చెప్పి బ్యాంకు చుట్టూ తిప్పిస్తున్నారని బాధితుల ఆందోళన. రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోపోయిన బంగారానికి తరుగు తీసి డబ్బులు చెల్లిస్తామని బాధితులకు చెప్తున్న బ్యాంక్ అధికారులు. వాయిదాలు పెడుతూ బ్యాంక్ చుట్టూ తిప్పుతున్నారని బాధితులు ఆందోళనకు దిగారు. మా బంగారానికి మార్కెట్ ధరను చెల్లించాలని బ్యాంక్ అధికారులను నిలదీసిన బాధితులు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బ్యాంకు ఖాతా దారులు పాల్గొన్నారు.

## కొండూరు గ్రామంలోని ముస్లిం యువతకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



**రాయపర్తి, మార్చి, 5(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో స్థానిక ముస్లిం యువత వినతి మేరకు, స్థానిక మస్జీద్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో స్పోర్ట్స్ కిట్ లను ఎస్. అం ్. అర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, తాళ్లపెల్లి సం తోష్ గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్ పార్టీ ముఖ్య దేశబోయిన ఉపేందర్, గబ్బేట యాకయ్య, శాస్త్రీబోయిన యాకయ్య,పాల్గొన్నారు.

## విద్యానగర్ తండాలో నూతన హార్వెస్టర్ మిషన్ ను ప్రారంభించిన ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి, మార్చి, 5(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం విద్యానగర్ తండా గ్రామంలోతాజా మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్ కు సంబదించిన నూతన హార్వెస్టర్ మిషన్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎస్. ఆర్. ఆర్. ఫౌండ్డేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్ పాల్గొన్నారు.

# అర్చక రత్న అవార్డు అందుకున్న రాజశేఖర శర్మ




**మంగపేట, మార్చి, 5(ప్రజాజ్యోతి):**
రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్దిగాంచిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మకు అర్చక రత్న అవార్డు దక్కింది. ఇంటర్ నేషనల్ హిందూ టెంపుల్స్, స్పిర్చువల్ ఆస్ట్రాలజర్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్వర్యంలో హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ముక్కామల రాజశేఖర శర్మను ఘనంగా సన్మానించి, అర్చక రత్న అవార్డుతో పాటు మేమెంటోను అందజేశారు. ఈ సంధర్బంగా ఇంటర్ నేషనల్ హిందూ టెంపుల్స్, స్పిర్చువల్ ఆస్ట్రాలజర్ వెల్ఫేర్ ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ అర్చక రంగంలో ముక్కామల రాజశేఖర శర్మ విశిష్టమైన కృషి చేస్తున్నారన్నారు. ముక్కామల రాజశేఖర శర్మ ప్రతిభాపాటవాలను, కృషిని ప్రసంశించారు. రాజశేఖర శర్మ ఇంకా ఎన్నో అద్భుతమైన విజయాలను సాధించాలని, మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. రాజశేఖర శర్మకు అవార్డు అందించడం, సన్మానించడం తమకు అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కాగా ముక్కామల రాజశేఖర శర్మకు అర్చక రత్న అవార్డు దక్కడంపై శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ అర్చకులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, మంగపేట మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముక్కామల రాజశేఖర శర్మకు అభినందనలు తెలిపారు.

## మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం



**మంగపేట, మార్చి, 5(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటి రోజు పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. బుధవారం మొదటి సంవత్సరం పరీక్షలకు మొత్తం 118 విధ్యార్థులకు గాను 109 మంది విద్యార్థులు హాజరవగా 9 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు కళాశాల ఇంచార్జ్ తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించి సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించామన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25% రాయితీని వినియోగించుకోవాలి

**- మార్చి 31 గడువు..దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆఫర్**

**- మరిపెడ మునిసిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి**



**మరిపెడ,మార్చి, 5(ప్రజాజ్యోతి):**
నిర్ణిత గడువులోగా దరఖాస్తు దారులు ఎల్ ఆర్ ఎస్ చెల్లిస్తే వారికి మొత్తంపై 25 శాతం మినహాయింపు వర్తిస్తుందని మరిపెడ మునిసిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన మరిపెడ మునిసిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మరిపెడ మునిసిపాలిటీ పరిధిలో మొత్తం 1248 దరఖాస్తులు నమోదు కాగా,ఒకరు ఎల్ ఆర్ఎస్ కట్టినట్లు తెలిపారు. మిగతా వారు మార్చి 31లోగా ఎల్ ఆర్ ఎస్ కట్టుకోవాలని సూచించారు. ఎల్ ఆర్ దరఖాస్తు దారుల కోసం మరిపెడ మునిసిపాలిటీలో స్పెషల్ డెస్క్ ఏర్పాటు చేశామని, 12కౌంటర్లు ఉంటాయన్నారు. ఒక్కో కౌంటర్లో 100 చొప్పున 1247దరఖాస్తుదారులకు కాల్ చేసి వారిని ఎల్ ఆర్ఎస్ కట్టుకునే విధంగా మొటివేట్ చేస్తామన్నారు. అంతే కాకుండా సందేహాలు ఉన్న వారు మునిసిపాలిటీలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ రాయితీని దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులె ఉపాధ్యాయులైన వేళ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు

**- ఎం.ఈ.ఓ శ్రీధర్.**



**రాయపర్తి, మార్చి, 5(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని ఎం.పీ.పీ .ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీ.ఈ.వో. గా శివకుమార్, ఎం.ఈ.ఓ.గా సాత్విక్, పాఠశాల హెచ్.ఎం.గా సంకీర్తన,కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మామునూరి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటివి దోహపడతాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్,ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, మురళి ,వివేక్, నరేష్,రాజేంద్రప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

**- యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు**




**మరిపెడ,మార్చి, 5(ప్రజాజ్యోతి):**
ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో వీరబాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 9,302 మంది ఇంటర్ విద్యార్థులు వుండగా,ప్రథమ సంవత్సరం 4,392 మంది,ద్వితీయ సంవత్సరం 4,910 మంది విద్యార్థులు మొత్తం 20 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ 20 పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా,చల్లని త్రాగునీరు తో పాటు పరీక్షకేంద్రానికి ఒక డాక్టర్ ను నియమించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలి ప్రైవేటు గవర్నమెంట్ విద్యార్థులను తేడా లేకుండా అందర్నీ సమానంగా పరీక్షా కేంద్రాల్లో హాజరయ్యే విద్యార్థులందరినీ సమానంగా చూడాలని వీరబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు

**144 సెక్షన్ అమలు చేసిన కమలాపూర్ సిఐ హరికృష్ణ**

**అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల పహారా..!**

**అన్ని ఏర్పాట్లు చేసిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు..!**



**కమలాపూర్ మార్చి, 5(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం మొదలయ్యాయి. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో రెండు పరీక్ష కేంద్రాల్లో గాను తెలంగాణ మోడల్ స్కూల్లో 271 మంది విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 269 మంది విద్యార్థులు పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో రాశారు. మొదటి రోజు తెలుగు పరీక్ష కావడంతో విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రానికి హాజరయ్యారు. మోడల్ స్కూల్ చీఫ్ సూపరింటెండెంట్ అనిత, జూనియర్ కళాశాల సూపరింటెండె ంట్ సరోజన ఆధ్వ ర్యంలో ప్రశాంతత వాతావర ణంలో విద్యార్థులకు అన్ని వసతుల మధ్య పరీక్షల నిర్వహణ చేశారు. కమలాపూర్ సిఐ ఈ హరికృష్ణ ఆధ్వ ర్యంలో రెండు పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పెట్రో లింగ్ నిర్వహిస్తూ 144 సెక్షన్ అమలు చేశారు.

సమీప ప్రాంతాల్లో ఎలాంటి దుకాణాలు జిరాక్స్ సెంటర్లు లేకుండా తనిఖీ చేశారు. ప్రశాంతత వాతావరణం లో విద్యార్థులు పరీక్షలు రాయాలని ఉజ్వల భవిష్యత్తు రాబోవు తరంలో సమాజం కోసం అందించాలని పిలుపునిచ్చారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**- కొత్తగూడ తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్**



**కొత్తగూడ, మార్చి, 5(ప్రజాజ్యోతి):** కొత్తగూడ : మండల కేంద్రంలో గాంధీనగర్ గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ " కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్యలు మార్చి 08, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును "విజయవంతం చేయాలనీ కర పత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు పూనేం సందీప్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి " తుడుం – దెబ్బ " ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మార్చి 8, 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివాసి మహిళ రాష్ట్ర సదస్సు ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రంలో ఉదయం 11 గంటలకు "వై జంక్షన్ వద్ద ఉన్న కుమ్రం%శీ% భీం విగ్రహం " నుండి ఐటిడిఏ మీదిగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. సాయంత్రం 04:00 గంటలకు ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక, ఆదివాసి మహిళా సంఘం ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ఉంటుంది. అంతర్జాతీయ మహిళా సదస్సుకు ఆదివాసి ప్రజలు ఆదివాసి మహిళలు కార్యకర్తలు ఆదివాసి ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళ శ్రామికులను గౌరవించిన రోజు, మహిళలకు పని గంటలు తగ్గింపు, ఓటు హక్కు కావాలని మహిళలపై అణిచివేతకు కారణమైన బూర్జువా వర్గ వారసత్వాన్ని పాలదోలండి అంటూ వేలాదిమంది మహిళలు వెలిగెత్తి చాటిన రోజు ఇతర చారిత్రాత్మక సంఘటనతో పాటు 146 మందిని కోల్పోయిన ట్రయాంగిల్ ఫ్యాక్టరీ దుర్ఘటనను స్మరించుకున్న రోజు ఆరోజు మార్చి 8, 1910 లో కోపెన్ హెగన్లో రెండో అంతర్జాతీయ సమావేశంలో ప్రముఖ కమ్యూనిస్టు యూదురాలు క్లారా జట్లిన్ కు మార్చ్ 8 ని అంతర్జాతీయతను కలిగి ఉందని మహిళల హక్కుల ఉద్యమాన్ని గౌరవించిందని మహిళల విశ్వవ్యాప్త ఓటు హక్కును సాధించింది కావున ఆ రోజులు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం జరుపుకోవాలని ప్రతిపాదించింది. ఆమె ప్రతిపాదనను అందరూ ఆమోదించి ఇప్పటికీ 115 సంవత్సరాలు కావస్తున్నది. క్లారా జెట్కిన్ చేసిన ప్రతిపాదన ప్రకారం మార్చి 8, అంతర్జాతీయ మహిళాదినంగా నిర్ణయించబడి ంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదట 1911లో జర్మనీ,ఆస్ట్రియా, డెన్మార్క, స్విట్జర్లాండ్ లో జరుపబడింది. మనదేశంలో మహిళలు అత్యధికంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. రైతంగా, రైతు కూలీ మహిళలు తరతరాలుగా భూస్వామ్య దోపిడికి గురవుతున్నారు. మహిళలు అత్యధికులు రైతాంగ,శ్రామిక వర్గాలకు చెందినవారే. ప్రపంచ వ్యాప్తంగా ఐక్య రాజ్యసమితి ఆదివాసి మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం, భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధన ద్వారా స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించబడ్డాయి. మరోపక్క భారత రాజ్యాంగం ఆడ మగ సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది. కార్యక్రమం తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యుడు బీజ్జ సందీప్, సిద్దబోయిన కిషోర్, మోకాళ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం



**వరంగల్ బ్యూరో, మార్చి 5 (ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని వివిధ సెంటర్లలో విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సంస్కృతం ఇంగ్లీష్ ఉర్దూ పరీక్షలు జరిగాయి. జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. పోలీస్ అధికారులు బందోబస్తూ నిర్వహిస్తూ, 144 సెక్షన్ అమలు చేస్తూ, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూసారు.

# రాజుపేట జడ్పీ పాఠశాలలో గోమాత విజ్ఞాన పరీక్షలు



**మంగపేట మార్చి, 5(ప్రజాజ్యోతి):** మండలంలోని రాజుపేట జడ్పీ పాఠశాలలో బుధవారం గోమాత విజ్ఞాన పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ అధ్వర్యంలో నిర్వహించిన ఈ విజ్ఞాన పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ మాట్లాడుతూ గోవు వల్ల కలిగే లాభాలు, గోవు నుండి వచ్చే పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, పంచకం, పేడ వంటి వాటితో తయారు చేసే పంచగవ్యతో సేంద్రీయ వ్యవసాయం, సేంద్రీయ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా వాడుతున్నారు. రాబోయే రోజుల్లో మీ మీ గ్రామాలలో గోవులు ఉన్నటువంటి వారు ఈ విధంగా ఉత్పత్తులతో అనేక రకాల లాభాలు పొందవచ్చని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు నాగమణి, జివిఎస్ఎన్. ప్రసాద్, వీరనారాయణ, జమున, పావని, రామారావు, రాజ్యలక్ష్మి, గణేష్, పద్మ, ప్రవీణ్ కుమార్, గడ్డం శ్రీనివాస్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, పోషన్న, రాజయ్య మహాదేవి, సుజాత, సురేందర్, పాఠశాల విద్యార్థుల పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో అధికారుల సమావేశం



**వాజేడు, మార్చి, 5(ప్రజాజ్యోతి):** ముస్లింల పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదర, సోదరిమనులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవలసిన చర్యల గురించి వారికి కావలసిన మౌళిక సదుపాయలైన నీరు, వీధి దీపాల ఏర్పాటు, వైద్యం, 24 గంటల కరెంట్, పారిశుధ్యం వంటి సదుపాయాలతో పాటు చివరి రోజు జరుపుకొనే రంజాన్ పండుగ గురించి ముస్లిం మత పెద్దలతో బుధవారం వాజేడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేసి ముస్లిం మత పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాసం పాటించడం అంటే ముస్లింలు తమ విశ్వాసాన్ని గుర్తుంచుకోవడమని, ఉపవాసం, ప్రార్ధన, దాతృత్వం యొక్క నిర్దిష్టమైన ఆచారాలతో పాల్గొంటామని, మతపరమైన సాంస్కృతిక ప్రాముఖ్యత ఉంటుం దని, ఈ నెలాఖరుతో రంజాన్ ఉపవాస దీక్షలు ముగిసిపోయి ఈద్–అల్–ఫీతర్ వస్తుందని, రంజాన్ ముఖ్యమైన ఇస్లామిక్ పండుగ అని, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా అధికారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశములో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, వాజేడు మెడికల్ ఆఫీసర్ మధుకర్, వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ మహమ్మద్ అర్షద్, డీటీ సత్యనా రాయణ, ఆర్ఐ కుమారస్వామి, ఇమామ్ లు, మత పెద్దలు, పాల్గొన్నారు.

## వేర్వేరు ఘటనల్లో ముగ్గురిపై కేసు

**మరిపెడ, మార్చి, 5(ప్రజాజ్యోతి):** నాటు సారా తయారీకి వినియోగించే నల్లబెల్లం,పట్టిక తరలిస్తున్న ఇద్దరిపై అదే విధంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒకరిపై మరిపెడ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ బొలగాని సతీష్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమచారం మేరకు బుధవారం మరిపెడ మండలంలోని గిరిపురం క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా బైకుపై ఇద్దరు వ్యక్తులు ప్రజల గుడుంబా తయారీకి, ఉపయోగించే నల్ల బెల్లం, పట్టిక పట్టుకొని వెళ్తుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి ఒక్క క్వింటా నల్ల బెల్లం,10 కేజీల పట్టిక స్వాధీనం చేసుకోవటం జరిగిందని వాటి విలువ సుమారు రూ. 11వేలు ఉంటుందన్నారు. ఈ మేరకు నల్లబెల్లం తరలిస్తున్న మరిపెడ మండలం దంటకుంట తండాకు చెందిన జర్పుల అఖిల్, పూసల తండాకు చెందిన భూక్య యోగిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదే విధంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఖమ్మం జిల్లా తిరుమలాయిపాలెం మండలం బంధంపల్లి గ్రామానికి చెందిన పెరుమళ్ల నాగరాజుపై కేసు నమోదు చేసి నిందితుడిని తహసీల్దార్ వద్ద రూ. లక్ష పూచికత్ పై బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సతీష్ హెచ్చరించారు.

## ముసిపట్ల విజయ్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**రఘునాథపల్లి, మార్చి, 5(ప్రజాజ్యోతి):** జనగామ వ్యవసాయ, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్. బీఆర్ఎస్ రఘునాథపల్లి మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ జన్మదినం సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ నాయకురాలు తిప్పారపు రమ్య జన్మదినం సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, మాజీ జడ్పీటీసీ బానోతు శారత, మాజీ ఎం పీపీ వై. కుమార్ గౌడ్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**- మరిపెడలో ప్రథమ ఇంటర్ 485 విద్యార్థుల హాజరు**

**మరిపెడ,మార్చి, 5(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రెండు సెంటర్లలో ఇంటర్ పరీక్షలుప్రశాంతంగాప్రారంభమైయ్యాయి. బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష జరగా మొత్తం 531 మందికి 485మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారు. మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 279మందికి 247మంది హాజరవగా 32 మంది గైర్హాజరైయ్యారు. టీజీ మరిపెడ మోడల్ పాఠశాలలో మొత్తం 252 మందికి 238 మంది విద్యార్థులు హాజరవగా 14 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కోసం అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## బైండోవర్ ఉల్లంఘించిన మహిళలను జైలుకు తరలింపు



**కొడకండ్ల / జనగామ, మార్చి, 5(ప్రజాజ్యోతి):**
మండలంలోని గుమ్మల బండ తండా కు చెందిన ముగ్గురు మహిళలు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు తహసిల్దార్ కోలా చంద్రమోహన్ మహిళలకు జైలు శిక్ష విధించారు. గుమ్మల బండ తండాకు చెందిన గుగులోతు అమృత (40), గుగులోతు సాలమ్మ (49), గుగులోతు లక్ష్మి (50), ముగ్గురు మహిళలు నాటు సారా తయారీ, అమ్మకాలు చేస్తూ గత నెలలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ లో కేసు నమోదు కావడం జరిగింది. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి న నేపథ్యంలో ముగ్గురు మహిళలను బుధవారం అరెస్టు చేసి తహసిల్దార్ ముందు హాజరు పరిచగా జైలు శిక్ష విధించడం జరిగింది. ఎక్సైజ్ ఎస్సై పద్మ, సిబ్బంది సర్వర్, రాజమోహన్ రెడ్డి, ఎండి పాషా, నవీన్, కుమారస్వామి మహేష్ వెంకటేష్ ఆధ్వర్యంలో మహిళలను నర్సంపేటలోని ప్రత్యేక కారాగారానికి తరలించడం జరిగింది. ఎవరైనా నాటు సారాయి అమ్మిన తయారుచేసిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ సంతోష్ రెడ్డి హెచ్చరించారు. ఈ అరెస్టు కార్యక్రమంలో డిటిఎఫ్ జనగామ ఎస్ఐ. మధు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను రాజును చేయడమే బిజెపి లక్ష్యం





**ఎల్కతుర్తి మార్చి 5 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో ఎండిపోతున్న రైతన్నల పంట పొలాలకు నీరు దిగిరావడం వారి కళ్లలో సంతోషం కనపడినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఇది తెలంగాణ రాష్ట్రం రైతుల రాష్ట్రం రైతుల హక్కులకై వారి యొక్క ఆపదలు తీర్చడనికి బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నిర్విరామంగా కృషిచేస్తుంది మరియు రాబోయేది తెలంగాణలో రామ రాజ్యం అది బిజెపి కి సాధ్యం అని మరొకసారి తెలీజేస్తున్న అని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు బాధిత రైతులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసిన మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్.

# న్యాయ కళాశాల కొరకు సదస్సును జయప్రదం చేయండి

**- యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు**

**- జీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్**



**వాజేడు, మార్చి, 5(ప్రజాజ్యోతి):**
భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేసే దిశగా న్యాయ నిపుణుల సదస్సును విజయవంతం చేయాలని జీఎస్పీ ములుగు జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు పూణెం ప్రతాప్ వాజేడు మండల వ్యాప్తంగా బుధవారం విస్తృత పర్యటన చేశారు. గుమ్మడిదొడ్డి, కొంగాల, కోయ వీరపురం, పెనుగోలు కాలనీ, చెరుకూరు, తదితర ఆదివాసీ గ్రామాల యువతతో సమావేశం ఏర్పాటు చేసి పూనెం ప్రతాప్ మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా ఆదిమ తెగల కోసం న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, మార్చి 9న వెంకటాపురం మండల కేంద్రంలోని కాపేడ్ సంస్థ ఆవరణలో ఆదివాసి న్యాయ నిపుణులు, ఆదివాసీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేయనున్న సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు విద్యారంగంలో కూడా ముందుకు రాణించాలని, ఐదవ షెడ్యూల్ ప్రాంత చట్టాలు, జీఓలు ప్రతి ఆదివాసి యువత తెలుసుకోవాలని, మన చట్టాల కోసం ప్రభుత్వాలతో పోరాడి మన రిజర్వేషన్లు పొందే దిశగా ముందుకు వెళ్లాలని ఆదివాసీలకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ బిడ్డలను విద్యకు దూరం చేస్తూ మన చట్టాలను జీఓలను మనకు తెలియనివ్వకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఆదివాసులను విద్యారంగంలో ముందుకు రానివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఎక్కడ మన చట్టాలు జీఓలు తెలుసుకుంటే ఆదివాసీ సమాజం ప్రభుత్వాలపై తిరగబడే అవకాశం ఉందని పాలకులు నయవంచన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆదిమ జాతుల సంక్షేమాన్ని, అభివృద్ధిని ఆకాంక్షించి భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ నాయకులు బోదెబోయిన సురేష్, కొంగాల యువత మొడెం వెంకటేష్, యాలం వినోద్, శ్యామల బన్నీ, సాగర్, రాజు, తాటి భుజంగ రావు, కోయవీరాపుర, చెరుకూరు, పెనుగోలు కాలనీ యువత పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**- కళాశాల ఆవరణలో 144 సెక్షన్**



**వాజేడు, మార్చి, 5(ప్రజాజ్యోతి):**
వాజేడు ప్రభుత్వ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9:05 నిమిషాలకు వచ్చిన విద్యార్థులను కూడా అధికారులు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. తొలిరోజు పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులు వాచ్ లు, సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్స్, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించలేదు. ప్రతి ఒక్క విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించి లోనకు అనుమతించారు. వాజేడు జూనియర్ కళాశాలలో 185 మంది పరీక్ష రాసే విద్యార్థులు ఉండగా అందులో 172 మంది పరీక్షకు హాజరయ్యారు. 13 మంది గైర్హాజరయ్యారు. విద్యార్థులు తెలుగు, హిందీ, జనరల్ ఫౌండేషన్ కోర్స్ విద్యార్థులు పరీక్ష రాశారు. సీసీ కెమెరాల నీడలో పోలీసులు బందోబస్తు మధ్య పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు జరిగాయి. పరీక్ష కేంద్రాల వద్ద వాజేడు ఎస్ఐ రాజకుమార్ ఆధ్వర్యంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీస్ బలగాలతో 144 సెక్షన్ అమల్లో ఉంచి పర్యవేక్షణ చేశారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ఆదేశాల మేరకు వాజేడు మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్ వద్ద వాజేడు పిహెచ్సి వైద్య సిబ్బందితో బుధవారం హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఎస్ఐ రాజ్ కుమార్, విద్య, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ప్రజాధనం వృధా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

**- బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు**



**గణపురంమార్చి, 5(ప్రజాజ్యోతి):**
ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లొ చేరిన 10 మంది ఎమ్మెల్యేల పై అనర్హత వేటు వేయకూడదని సుప్రీంకోర్టు లాయర్లకు 22 లక్షల లు ఫీజుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న ప్రజాధనాన్ని తన పార్టీ కోసం వాడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకు నిధులు లేవంటూ ప్రజాధనాన్ని పార్టీ కోసం వాడుతున్నారని వారిపై అనర్హత వేటు పడితే నష్టం ప్రభుత్వానికా లేక పార్టీ కా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఉన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా, గిరగాని రవి



**పాలకుర్తి మార్చి, 5 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని జనగామ రూట్ శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా గిరగాని రవి గౌడ్, ఉపాధ్యక్షులుగా కాసరబోయిన నరేష్, కార్యదర్శిగా చిదురాల కృష్ణమూర్తి, కోశాధికారిగా పశులది శంకర్ లను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ రాష్టస్థాయిలో భూపాలపల్లి జట్టు ప్రతిబ

**. బహుమతి పొందిన జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా క్రీడా అధికారి రఘు**



**గణపురంమార్చి, 5(ప్రజాజ్యోతి):**
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సీనియర్ 45 సంవత్సరాల బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో భూపాలపల్లి జట్టు సత్తా చాటింది. బాల్ బాడ్మింటన్ టోర్న మెంట్ ఫ్రెండ్స్ క్లబ్ చొడవరం ఆధ్వర్యంలో చోడవరం లో ఈనెల 1,2, రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించగా భూపాలపల్లి జిల్లా బాల్ బాడ్మింటన్ జట్టు హైద్రాబాద్ జట్టుతో హోరా హోరి పోరాడి రెండు జట్లు సమవుజ్జీలుగా నిలిచారు. రన్నర్స్ గా గెలిపొందారు. భూపాలపల్లి జట్టు కెప్టెన్ మాడిశెట్టి రవిందర్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభకనబరిచిన భూపాలపల్లి జట్టు సభ్యులు అమద్ పాషా, సదయ్య వెంకన్న శ్రీనివాస్, ఐలయ్య, కుమార్ లు తొలసారిగా ఈ విజయాన్ని సాధించారు. విచేతలకు ఆంధ్రప్రదేశ్ చోడవరం ఎమ్మెల్యే సూర్యన నాగ సన్యాసిరాజు చేతుల మీదుగా షీల్డ్ తో పాటు నగదు రూ. 8 వేలు భూపాలపల్లి జట్టుకు అందజేశారు. విజేతలుగా నిలిచిన భూపాలపల్లి జట్టుకు జిల్లా క్రీడా అధికారి చిర్ర రఘు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు భూపాలపల్లి జిల్లా' బాల్ బాడ్మింటన్ అధక్షులు తిరుపతి, కారిదర్శి సాంబయ్య, కోశాధికారి, రవిందర్, గణపురం మండల అధ్యక్షుడు మోట పోతుల చందర్ గౌడ్ క్రీడాకారులు సతీష్ మల్లేష్, శంకర్, రాజు కానిస్టేబుల్ సతీష్ గుండెబోయిన తిరుపతి, దుర్గయ్య, రవి, బుచ్చిరెడ్డి, వీర స్వామి అభినందనలు తెలిపారు.

# గురుకులాల్లో మెనూ పాటించని అధికారులు

ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5 హనుమకొండ

-పేద పిల్లల పరిస్థితులు పట్టించుకోని అధికారులు.

- పడుకోవడానికి బెడ్స్ లేక ఇక్కట్లు

-ఆహారంలో పురుగులు, రాళ్లు



**హనుమకొండ మార్చి, 5(ప్రజాజ్యోతి):** లోని పలు షెడ్యూల్ కులాల ల వసతి గృహాల్లో హాస్టల్ వార్డెన్స్ సమయ పాలన పాటించకుండా వ్యవహరిస్తు న్నారు. అంతేకాకుండా విద్యార్థుల ఆహార భద్రతను పట్టించుకోకుండా లాభాపేక్ష ధ్యేయంగా ఆహార నాణ్య తలో ప్రమాణాలు పాటించకు ండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. వీరిపై సరైన పర్యవేక్షణ అధికారులు పనితీరు కూడా సరిగా లేదని అందుకే వీరి సమయపాలన లేని, ఆహార నాణ్య త పాటించకుండా ఆహారంలో రాళ్లు, సరైన బెడ్స్ లేకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న తీరును బట్టి తెలుస్తు ంది.

పేద పిల్లలకు సరైన వసతులతో సరైన ఆహార నాణ్యతతో కూడిన గురు కుల వ్యవస్థను ఇలాంటి అధికారులు చేపట్టి తప్పుదోవ పట్టిస్తు న్నారని పలుమార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవట్లేదు. కావున కలెక్టర్ గారు ఇలాంటి పరిస్థితులపై చర్య తీసుకోవాలని విద్యార్థులు వాపోతున్నారు.

# మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్

-కడియం రాజీనామా చేసి నీతి నిజాయితి నిరూపించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**రఘునాథపల్లి, మార్చి, 5(ప్రజాజ్యోతి):** గడచిన 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషనఘనపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని మాట్లాడుతూ రైతులకు సరైన కాలంలో నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం: ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని అన్నారు. కడియం శ్రీహరి కేవలం మాటలకే పరిమితం అవుతూ రూ. 1000 కోట్లు అని మాయ మాటలు చెపుతూ ఏక్కడ కూడా తట్టెడు మట్టి కూడా ఇప్పటివరకు తీయలేదని అన్నారు. వి లువలు మాట్లాడే కడియం శ్రీహరి ఏమాత్రం రాజ్యాంగ విలువలు ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచి ఆయన నీతి నిజాయితీ నిరూపించు కోవాలి అన్నారు. ఏప్రిల్ నెలలో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రజత జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఇప్పటికి కేసీఆర్ పిలుపునిచ్చారని అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ కూడా మళ్లీ ప్రారంభించి మెంబర్షిప్ పూర్తయిన తర్వాత గ్రామస్థాయి నుంచి నియోజకవర్గస్థాయి రాష్ట్రస్థాయి వరకు మళ్లీ కొత్తగా కమిటీలు ఏర్పరచుకోబడతాయని అన్నారు. కాబట్టి పత్తి ఒక్కరూ ప్రతిపక్షంగా, ప్రజల పక్షాన పోరాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, మాజీ జడ్పీటీసీ బానోతు శారద, మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్, జిల్లా నాయకులు, జిల్లా యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల బాధిత కుటుంబాలను పరమర్శించిన నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి మార్చి, 5 (ప్రజాజ్యోతి):** మండలంలోని రాఘవాపురం,లక్ష్మీనారాయణ పురం, అయ్యంగారి పల్లి, ఎల్లమ్మ గడ్డ తండా, అట్యతండా గ్రామాల కార్యకర్తలు ప్రమాదాలలో మృతి చెందిన, గాయపడిన బాధిత కుటుంబాలను బుధవారం వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, మనో ధైర్యాన్ని కల్పించి ప్రగాడ సానుభూతిని తెలిపి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి. వారితో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల నాయకులు, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, గోనె మ హే ందర్ రెడ్డి, గాదపాక భాస్కర్, ఆది నారాయణ,పార్టీ సీని యర్, యువజన, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

# ఆగి ఉన్న కారును ఢీ కొన్న లారీ.. తప్పిన పెను ప్రమాదం



**దామెర,మార్చి, 5(ప్రజాజ్యోతి):** జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న కారును లారీ ఢీకొట్టిన సంఘటన దామెర మండలం ఊరుగొండ – ఒగ్లాపూర్ మధ్యలో జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ వైపు వెళ్తున్న కారును జాతీయ రహదారి పక్కన నిలిపి పండ్లు కొనుగోలు చేస్తుండగా.. వెనుక నుండి వస్తున్న లారీ వేగంగా కారును ఢీ కొట్టింది. రహదారి పక్కన నిలిపిన కారు పొలంలోకి దూసుకెళ్ళింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఈ ఘటనలో కారు వెనుక భాగంలో కొంత మేర దెబ్బతింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు సురక్షితంగా ఉన్నారు. జాతీయ రహదారిపై కూరగాయలు, పండ్లు కొనుగోలు చేస్తున్న క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇగ్నో యూనివర్సిటీ నుండి డిగ్రీ పట్టా అందుకున్న సాతూరి సుమన్



**భీమదేవరపల్లి మార్చి, 5(ప్రజాజ్యోతి):** మొదటి "మేల్" నర్సింగ్ గా సేవలు అందిస్తూ, ఇగ్నో యూనివర్సిటీ నుండి డిగ్రీ పట్టా అందుకున్న సాతూరి సుమన్. మండల కేంద్రానికి చెందిన సాతూరి సుమన్ ప్రభుత్వ నర్సింగ్ ఉద్యోగంలో సేవలు అందిస్తూ, ఉన్నత చదువులు చదువుకోవాలనే దృఢ సంకల్పంతో, బాచిలర్ ఆఫ్ డిగ్రీ కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ హైదరాబాద్ నందు ఉన్నత విద్యని అభ్యసించి బుధవారం ఇగ్నో దూరవిద్య ద్వారా టీఎస్పీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం చేతుల మీదుగా డిగ్రీ పట్టాని అందుకున్నారు. భీమదేవరపల్లి గ్రామానికి చెందిన సుమన్ ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసాన్ని భీమదేవరపల్లి హై స్కూల్, ఇంటర్, డిగ్రీ స్థానిక ఏకేవిఆర్ డిగ్రీ కళాశాలలో చదివారు. మొట్టమొదటి సారిగా పురుషుల విభాగంలో "మేల్" నర్సింగ్ గా వరంగల్ ఎంజీఎం లో పనిచేశారు. ప్రస్తుతం పరకాల ప్రభుత్వాసుపత్రిలో సేవలు అందిస్తున్నారు. సుమన్ డిగ్రీ పట్టా పొందడం పట్ల గ్రామస్తులు, ఏ కెవిఆర్ కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు



**దామెర, మార్చి, 5(ప్రజాజ్యోతి):** మృతుల కుటుంబాలను బీజేపీ నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించారు. దుర్గంపేట గ్రామానికి చెందిన ముత్యాల గణేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని చెప్పి బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ పావుడాల మధుకర్, సూర చందర్, ముత్యాల అర్జున్ గౌడ్, గండు అన్వేష్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, గండు పరశురాం, గోగుల సమ్మిరెడ్డి, బూత్ అధ్యక్షులు నూకల రవీందర్, గండు అన్వేష్, మైలా శశి, దాసు శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, గడ్డ కార్తీక్, గండు అన్వేష్, గండు హరీష్, ముత్యాల అజయ్, రాజు, కర్ణాటక మురళి, దాశరి రాజు, సాంబారి విగ్నేష్, కావట్టి శ్రీకాంత్,పాల్గొన్నారు.

# వేములవాడలో జరిగే డిహెచ్ పిఎస్ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలి



**గణపురంమార్చి, 5(ప్రజాజ్యోతి):** 11, 12 ,13, తేదీల్లో వేములవాడలో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో వేములవాడ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ హక్కుల సాధన కోసం డిహెచ్ పిఎస్ నిర్వహిస్తున్న రాష్ట్ర సమావేశాలకు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో అన్ని విషయాలపై సమగ్ర చర్చ జరగనుందని ఆయన వివరించారు. సీనియర్ నాయకులు కట్ల శంకరయ్య, చిలివేరు ఉదయాకర్, ఎల్కేటి సాంబయ్య, అమృత రాజేశ్వరి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలించిన జిల్లా కలెక్టర్: రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మార్చి, 5(ప్రజాజ్యోతి):** బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ బాలికల జూనియర్ పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరు, స్క్రైబ్ విధానం గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యవసర వస్తువుల పంపిణీ



**రాయపర్తి ,మార్చి 5 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో రెడ్డబోయిన ఎల్లయ్య కుమారుడు రెడ్డబోయిన వెంకటేష్ (22)మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఏస్. అర్. అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య,పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకటయ్య, కోలా యాకయ్య, బోయిని కొమురయ్య, బోయిని పెద్దులు, గబ్బేట ప్రవీణ్, బోయిని అనిల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యం

**- ట్రైని ఐపీఎస్ మనన్ భట్**



**దామెర, మార్చి 5 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలంటే ఏకాగ్రతతో చదవాలని దీంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని ట్రైనీ ఐపీఎస్ శ్రీ మనన్ భట్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో దామెర లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ జాగృతి దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం పై నిర్వహించిన అవగాహన సమావేశంలో దామెర పోలీస్ స్టేషన్ లో శిక్షణలో ఉన్న ఐపీఎస్ మనన్ భట్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ట్రైనీ ఐపీఎస్ శ్రీ మనన్ భట్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఆశ చూపించి, డబ్బులు తస్కరిస్తున్నారని, జాగరూకత తో ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వాడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులు తాము సాధించలేని వాటిని తమ పిల్లలు సాధించాలని కోరికతో ఉంటారని ఆ విధంగా చదివిస్తారన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని పిల్లలు నిలబెట్టాలన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయరాదని సమయం విలువ తెలుసుకొని ప్రతి విద్యార్థి నడుచుకోవాలని సూచించా రు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు పెద్దవారిని గౌరవించాలని చెడు వ్యసనాల బారిన పడవద్దు అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఇంటర్నెట్ విద్యాపరమైన విషయాల కు మాత్రమే పరిమితం చేయాలన్నారు. విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై తమ తల్లిదండ్రులకు పెద్ద వారికి అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకు లావాదేవీలు చరవాణి లావాదేవీలు వంటి వాటిపై పూర్తిస్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రత నియమాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం హెల్మెట్ ను విధిగా ధరించడం వంటి వాటిపై తల్లిదండ్రులకు చెప్తూ ఉండాలన్నారు. వీరి వెంట ఎస్సై కొంక అశోక్, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన డాక్టర్ కాళీ ప్రసాద రావు



**ఆత్మకూరు, మార్చి 5 (ప్రజాజ్యోతి):** మృతుల కుటుంబాలకు బిజెపి నాయకుడు డాక్టర్ కాళీ ప్రసాద రావు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచాడు. బుధవారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన కడుదుల చిరంజీవి మరియు బొల్లంపల్లి సారమ్మ ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందగా తెలుసుకొని వారి దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి సంతాపం తెలియజేసి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బీజేవైఎం అధికార ప్రతినిధి ఉగసాయి కృష్ణ, మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, పెండ్లి సుమన్, వేముల సురేష్, అల్లె మహేందర్, బత్తిని వీరస్వామి, బోరిగం వీరన్న, కడుదుల జైపాల్ రెడ్డి, కడుదుల ప్రతాప్, వాసరి భరత్, కందికొండ ప్రవీణ్, బొల్లంపల్లి నరేష్, రాజు మరియు మృతుల కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హలో పద్మశాలి..!చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**- పోస్టర్ ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి**

**- పద్మశాలి ఐక్యతకై కదం తొక్కిరండి: చైర్మన్ ఝాన్సీ రాణి**



**కమలాపూర్ మార్చి, 5(ప్రజాజ్యోతి):** పద్మశాలి కుల బాంధవుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పద్మశాలి బిడ్డ ఈ నెల 9న హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే పద్మశాలీల బహిరంగ సభకు హాజరు కావాలని కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటమ్ ఝాన్సీ రాణి రవీందర్ పిలుపునిచ్చారు. కమలాపూర్ మండల కేంద్రంలో పద్మశాలి కుల బాంధవులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. హలో పద్మశాలి చలో హైదరాబాద్ నినాదంతో కదం తొక్కి ముందుకు సాగాలన్నారు. పద్మశాలి బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలువురు మంత్రులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. పద్మశాలీల సమస్యల పరిష్కారం కోసం శంఖారావం పురించబోతున్నామని ప్రతి ఒక్కరి హక్కుని బాధ్యతగా సభను విజయవంతం చేయాలన్నారు. కేడీసీసీబీ కరీంనగర్ డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, మండల అధ్యక్షులు బొప్ప శివ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికంటి రాజేందర్, ఆడెపు విజయ, ఆడెపు శ్రీకాంత్, శంకరయ్య, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన దుద్దిల్ల శ్రీను బాబు



**మహా ముత్తారం,మార్చి, 5 (ప్రజాజ్యోతి):** మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన పింగళి రవీందర్ రెడ్డి ,ఇటీవల రోడ్డు యాక్సిడెంట్లో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను రేగులగూడెం మాజి సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డి ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని సింగారం గ్రామానికి చెందిన మేకల రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్తంభంపల్లి పీకే కొత్త పాత రేగులగూడెం, బోర్ల గూడెం, నిమ్మగూడెం, పెగడపల్లి గ్రామాలలో పలు కుటుంబాలను దుద్దిల్ల శ్రీను బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అతని వెంట మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడిగా బైరి సంతోష్ నియామకం

**హర్షం వ్యక్తం చేసిన విద్యుత్ ఉద్యోగులు**
**విద్యుత్ రంగా సమస్యల సాధనకై పోరాటం చేస్తా..!**
**డివిజన్ అధ్యక్షుడు బైరి సంతోష్ కుమార్ వెల్లడి**

**కమలాపూర్ మార్చి, 5 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా రూరల్ డివిజన్ విద్యుత్ బిసి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రూరల్ డివిజన్ అధ్యక్షుడిగా కమలాపూర్ లైన్మెన్ బైరి సంతోష్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. కార్యదర్శిగా ఎన్ రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఉమేష్, ప్రకాష్, సంయుక్త కార్యదర్శిగా జనగాని రమేష్, ముఖ్య సలహాదారుగా సంపత్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సంతోష్ కుమార్ బైరి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ పదవిని అందించినందుకు తోటి ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిసి ఐక్యతను చాటుతూ విద్యుత్ శాఖలో బీసీల హక్కుల కోసం పనిచేస్తామని, విద్యుత్ కార్మికుల కోసం నిరంతరం ఉద్యమిస్తూనే ఉంటామని హామీ ఇచ్చారు. టీజీ ఎన్పీడీసీఎల్ జిల్లా అధ్యక్షులు నాగెల్లి సదానందం, కార్యదర్శి నీలారపు రాజేందర్, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి రంగు సత్యనా రాయణ, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తరుణ్ కుమార్, కంచు చంద్రమౌళి లకు కృతజ్ఞతలు తెలిపారు.



# భార్గవ పద్మశాలి సంఘము ఆర్థిక సహాయం



**గణపురంమార్చి, 5(ప్రజాజ్యోతి):**
భూపాలపల్లిజిల్లా గణపురం మండల చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో సింగరేణి 1000 కోటర్స్ శ్రీ భార్గవ పద్మశాలి పరపతి సంఘం సభ్యురాలు శ్రీ భాగవతం సరస్వతి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పద్మశాలి పరపతి సంఘం తరఫున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పద్మశాలి పరపతి సంఘం నాయకులు శ్రీ భీమనాథుని సత్యనారాయణ మారయ్య షేర్ కుమార్ స్వామి రాజేశం వెల్లండి శ్రీకాంత్ కుసుమ రాజయ్య కుసుమ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలినేని లింగారావు**

**మొగుళ్లపల్లి మార్చి, 5 (ప్రజాజ్యోతి):**
కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని, గత ప్రభుత్వంలోని నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన, ధైర్యం, ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు అన్నారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు బుధవారం ముల్కలపల్లి ఎంపీటీసీ పరిధిలోని పోతుగల్లు, కొర్కిశాల గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించగా.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి లింగారావు కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు నేతృత్వంలో భూపాలపల్లి నియోజకవర్గంలో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తూ..ప్రజాసంక్షేమం కోసం గ్రామాల అభివృద్ధికి నిధులను ఖర్చు చేస్తుందన్నారు. గ్రామాలలో మంజూరైన నిధులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పరిధి గ్రామాల ఇంచార్జీలు మల్సాని రాజేశ్వర్ రావు,నడిగోటి రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లేపల్లి చంద్రయ్య,పర్శు రాములు,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

**- తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు కుమార స్వామి**



**పాలకుర్తి మార్చి, 5(ప్రజాజ్యోతి):**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసి పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర అధ్యక్షులు గోధుమల కుమారస్వామి కోరారు. మండల కేంద్రంలోని పంచ గుళ్ళు ఆవరణలో ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక సమావేశం బుధవారం నిర్వహించిన ఈ సమావేశంలో నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. నియోజకవర్గం నూతన అధ్యక్షులు మూల ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర అధ్యక్షులు గోధుమల కుమారస్వామి,పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, ఫ్యామిలీ హెల్త్ కార్డ్ అందజేసి ఉద్యమకారులను గౌరవించాలన్నారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గం ముఖ్య సలహాదారులు ఎడవెల్లి దండయ్య, పొలాస సోమయ్య, సింగ మహేందర్ రాజు, నియోజకవర్గ కన్వీనర్ యాకన్న, మండల అధ్యక్షులు నారగోని సోమన్న,దేవరుప్పుల మండల అధ్యక్షులు కత్తుల సుధాకర్, సాంస్కృతిక విభాగం ఇంచార్జి గుగ్గిల్ల ఎల్లన్న, మండల ప్రధాన కార్యదర్శి చిటూరు రామచంద్రు, ఆరూరి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 100 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేసిన ఆర్ అండ్ బి అధికారులు

**-త్వరలో ప్రారంభం కానున్న పనులు**



**గణపురం మార్చి, 5 (ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులకు ఆర్ అండ్ బి అధికారులు శ్రీకారం చుట్టారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల వెడల్పుతో మార్కింగ్ చేశారు. ఆర్ అండ్ బి ఏఈ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో కొలతలు పూర్తి చేశారు. సుమారు 18 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఏఈ నవీన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ తదితర సిబ్బంది ఉన్నారు.

# కబడ్డీ ఆడుతున్నప్పుడు విద్యార్థికి గాయాలైన ఘటనపై విద్యార్థి తల్లిదండ్రుల ఆందోళన

**కబడ్డీ ఆడుతుండగా విద్యార్థికి గాయాలయ్యాయి తల్లితండ్రులకు సమాచారం ఇవ్వని పాఠశాల యాజమాన్యం**
**దీనిపై ఆగ్రహించిన తల్లిదండ్రులు గ్రామంలో పాఠశాల బస్సును అడ్డుకొని తల్లిదండ్రుల ఆందోళన**



**ఎల్కతుర్తి మార్చి, 5(ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సెయింట్ థామస్ పాఠశాల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకోకుండా విద్యార్థులతో క్రీడలు ఆడించడంపై తల్లిదండ్రులు మండిపడ్డారు. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దామెర గ్రామానికి చెందిన అల్లెపు శ్రీను, పద్మ దంపతుల కుమారుడు అంజి సెయింట్ థామస్ హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్నాడు. ఫిబ్రవరి 12 నాడు పి టి సార్ తిరుపతి విద్యార్థుల కు కబడ్డీ ఆడిస్తూ తను విద్యార్థులను పట్టించుకోకపోవడంతో విద్యార్థి అంజికి వృషనాలమీద ఇంకో విద్యార్థి తన్నడంతో బలమైన గాయం అయింది. పి. టి సర్, కాని స్కూల్ యాజమాన్యం విద్యార్థి తల్లితండ్రులకు విషయం చెప్పలేదు. గాయం అయినా అయిదు రోజులకు నొప్పిబాగా అవడంతో ఇలా జరిగిందని విద్యార్థి తల్లితండ్రులకు చెప్పడంతో ముల్కనూర్ హాస్పిటల్ కు తీసుకెళ్ళినా తగ్గకపోతే స్కూల్ కెళ్ళి పి. టి సర్ ను అడిగితే అప్పుడు ప్రిన్సిపాల్ కార్తీక్ రావు నిను హాస్పటల్ కు తీసుకెళ్తా అన్ని నినే చూసుకుంటానని చెప్పి హుజూరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్తే స్కాన్ చేసి చూసాక బ్లెడ్ గడ్డ కట్టింది. హన్మకొండ కు తీసుకెళ్ళామని చెప్పడంతో హన్మకొండ హాస్పిటల్ లో సర్జరీ చేసి వృషనాన్ని తీసేసారు. హాస్పటల్ నుండి తీసుకచ్చినాక మాట్లాడుదాం అప్పటిదాకా ఎవరికీ చెప్పకు అన్న కార్తీక్ రావు ఇప్పుడు ఏంచేసుకుంటావో చేసుకో అని విద్యార్థి తల్లి తండ్రులను బెదిరిస్తున్నాడు. బుధవారం రోజునా దామెర గ్రామంలో పాఠశాల బస్సును ఆపి విద్యార్థికి న్యాయం చేయాలని ఆందోళన చేశారు.




# విద్యుత్ తీగలు తగిలి జమాయిల్ తోటలో అగ్నిప్రమాదం

**ఆత్మకూరు, మార్చి, 5(ప్రజాజ్యోతి):**
ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బూర పద్మ రమేష్ లకు సంబదించిన పత్తిపాక శివారులోని మూడు ఎకరాల జామాయిల్ తోట బుధవారం విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ సంభవించి దగ్ధంమైంది. దీంతో జమాయిల్ తోటలో అగ్ని ప్రమాదం సంభవించి 5 లక్షల వరకు పంట నష్టం వాటిల్లిందని బాధితుడు రమేష్ తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

